# అర్హులైన జర్నలిస్టులందరికీ
# ఇళ్ల స్థలాలు

- ❑ హెల్త్ కార్డులు, అక్రిడేషన్ సమస్యలకు త్వరలోనే పరిష్కారం
- ❑ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- ❑ పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల ఆత్మీయ సమావేశం







**కూసుమంచి, నవభూమి, ఫిబ్రవరి 3:** అర్హులైన ప్రతీ జర్నలిస్టుకి ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇళ్ల స్థలం మంజూరు చేయించడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కూసుమంచిలోని విజయరామ ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన పాలేరు నియోజక వర్గ మీడియా మిత్రుల సమావేశంలో మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తమ ప్రభుత్వంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టు ఇండ్ల సొసైటీ సమస్య సుప్రీం కోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. అయినప్పటికీ న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే ప్రక్రియ గురించి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. అతి త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా అక్రిడేషన్, హెల్త్ కార్డుల మంజూరు జాప్యం, అమలులో తలెత్తుతున్న లోపాలను సవరిస్తామని తెలిపారు.

అలాగే మీడియా మిత్రుల విజ్ఞప్తి మేరకు కూసుమంచి కేంద్రంలో మీడియా హౌజ్ కానీ ప్రెస్ క్లబ్ కానీ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇవి కాకుండా ఇంకా ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని జర్నలిస్టులకు సూచించారు. తన పరిధిలో ఉన్న సాధ్యమైన, న్యాయమైన కోరికలన్నీ పరిష్కరిస్తానని మంత్రి పొంగులేటి వారికి హామీ ఇచ్చారు.

# ప్రతి దరఖాస్తు పరిశీలించి
# పరిష్కరించండి

- ❑ కలెక్టర్ జితేష్ వి పాటిల్

9






**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత అధికారులను సోమవారం ప్రజావాణిలో ఆదేశించారు.

**గ్రీవెన్స్‌లో కొన్ని ఫిర్యాదులు**

దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ భార్య రాములు నా భర్త మూడు సంవత్సరాల క్రితం చనిపోయినాడు అని అతని యొక్క వృద్ధాప్య పెన్షన్ రద్దు చేయబడినదని వయోభారం వల్ల నాకు పక్షవాతం వచ్చినదని కావున నాకు వృద్ధాప్య పింఛను మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తులు పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం పిల్లవాగు గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన చిన్న సన్నకారు రైతులకు ఉన్నటువంటి భూమిలో వర్షం నీటి మీద ఆధారపడి పంటలు పండిస్తున్నామని, వర్షాలు లేకపోవడం వల్ల మా పొలంలో వేసిన పంటలు మొత్తం ఎండిపోవడం జరిగిందని మా యొక్క స్థితిగతులను పరిశీలించి మా పొలాల్లో వ్యవసాయ బోర్లు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం ఐటీడీఏ పీవో కి ఎండార్స్ చేశారు.

కొత్తగూడెం మండలం రామవరం 10వ వార్డు,6వ వార్డు మధ్యలో ఉన్న వాగు ( కుంట) యందు వ్యర్థాల వలన గ్రామ ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూ అందులో నివసిస్తున్న విషపురుగులు,పాములు, దోమల వలన వచ్చే రోగాలతో అనేక రకములుగా ఇబ్బందులు పడుతున్నామని తుమ్మ చెట్లు ఏపుగా పెరిగి అందులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి కొత్తగూడెం మున్సిపాలిటీ వారికి ఆదేశాలు జారీ చేసి కుంటను శుభ్రం చేసి గ్రామ ప్రజలకు దాని వలన వచ్చే రోగాల బారి నుండి కాపాడగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.




# నవభూమి
## జిల్లా అనుబంధం
04 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజిలు:12
www.epaper.navabhoomi.in


# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు..
# అభివృద్ధి చెందలేం

- ❑ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ❑ ప్రకృతిని వెంటబెట్టుకొని, ప్రకృతితోనే నడవాలి
- ❑ అటవీ కార్యాలయ భవన శతాబ్ది వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 3:** అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళులర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు



నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది





వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగ లో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడుపెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్,



ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణగా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివోలు, ఎఫ్ఆర్వోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక

## ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పసుమర్తి లక్ష్మణరావు

## శుభాకాంక్షలు తెలిపిన క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్





**ఇల్లెందు ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ గౌరవ గౌరవ అధ్యక్షుడిగా సీనియర్ జర్నలిస్ట్, నవభూమి దినపత్రిక ప్రతినిధి పసుమర్తి లక్ష్మణరావు ఎన్నికైనట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ తెలిపారు. ఇల్లందు పట్టణంలో సుదీర్ఘకాలంగా జర్నలిస్టుగా కొనసాగుతూ తోటి జర్నలిస్టులు కష్టకాలంలో ఉన్న సమయంలో ఆదుకున్న లక్ష్మణరావు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ప్రెస్ క్లబ్ కే గర్వకారణం అని క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. లక్ష్మణరావు గౌరవ అధ్యక్షులుగా ఎంపిక కావడం పట్ల ప్రెస్ క్లబ్ సభ్యులు, కార్యవర్గ కమిటీ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల వారు హర్షం వ్యక్తం చేశారు

# ఆపరేషన్ స్మైల్-11 విజయవంతం

## 53 మంది బాలకార్మికులకు విముక్తి

## వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (క్రైం ), నవభూమి ఫిబ్రవరి 3:** ఆపరేషన్ స్మైల్-11 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు . ఈ ఏడాది జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఖమ్మం కమిషనరేట్ పరిధి లో 53 మంది బాల బాలికలను గుర్తించి విముక్తి కలిగించినట్లు తెలిపారు. 44 మంది బాలురు , బాలికలు 04 మొత్తం 53 మంది వున్నారని అన్నారు. ఇందులో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు16 మంది, తెలంగాణకి చెందిన వారు 37 మంది వున్నట్లు తెలిపారు. రెండు కేసులు నమోదు కాగా 44 బాలకార్మికులని వారి తల్లిదండ్రులకు అప్పగించారని, మరో 9 మందిని రెస్క్యూ హోమ్ కు తరలించారని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్ములన కో సం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామన్నారు. ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయినా వారి సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం అందంచాలన్నారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని అయన అభినందించారు.

# గుడ్ మార్నింగ్ స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ స్కూలు నిర్వాహకులు వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల చేత సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకము, అర్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రోచ్చారణల మధ్య సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. వసంత పంచమి సందర్భంగా అక్షరాభ్యాసం చేసుకుంటే అమ్మవారి ఆశీస్సులతో పిల్లలు విద్యారంగంలో రాణిస్తారని వేద పండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి,మరియు ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు

# పోలీస్ క్రీడాకారులను అభినందించిన పోలీస్ కమిషనర్







**ఖమ్మం (క్రైం), నవభూమి, ఫిబ్రవరి 3:** తెలంగాణ రాష్ట్ర 3వ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్‌మీట్ లో 42 పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. కరీంనగర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 28 నుంచి ఫిబ్రవరి ఒకటో తేదీ వరకు జరిగిన క్రీడాపోటీల్లో 29 క్రీడాంశాలకు 20 పోలీస్ జోన్‌ల నుంచి సుమారు 2400 క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. కరీంనగర్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోని 12 వేదికల ద్వారా ఈ క్రీడాపోటీలను నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, షటిల్, బ్యాడ్మింటన్, జూడో, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షటిల్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్ తదితర పోటీలు పతకాలు సాధించారు. ఓవరల్ చాంపియన్ షిప్ మూడవ స్దానంలో భద్రాద్రి జోన్ నిలిచింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్రీడస్ఫూర్తిలో జాతీయ స్దాయి పోలీస్ స్పోర్ట్స్ మీట్ లో పతకాలు సాధించాలి అకాంక్షించారు. పోలీసు ఉద్యోగమనేది ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని, ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. మహిళా ఉద్యోగులు సైతం రాష్ట్ర పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి, విజయబాబు, ఏసీపీ (ఏఆర్) నర్సయ్య, సుశీల్ సింగ్ పాల్గొన్నారు

# విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా బాల్‌మేళా

■ **జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పాటిల్**



**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి జిల్లా బ్యూరో చీఫ్:** విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల ప్రదర్శన లక్ష్యంగా ఫిబ్రవరి నెలలో బాల్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బాల్ మేళాకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరిస్తూ విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపు కోసం జిల్లాలో వినూత్న చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దీనిలో భాగంగానే ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో వర్క్ షీట్స్ అమలు చేసి దాని ఫలితాలు విశ్లేషణ తర్వాత జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించమని, జిల్లాలోని 165 పాఠశాలల్లో ప్రత్యేకంగా రూపొందించిన గ్రంథాలయాలు ఏర్పాటు చేశామని, నూతన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను నియమించామని, వీటన్నిటి ఆధారంగా పిల్లలలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అని అన్నారు. ఈ బాల్ మేళ ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రదర్శించి వారిని ప్రోత్సహించటం, అదేవిధంగా విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు కృషిచేసిన పాఠశాలలకు గుర్తింపునివ్వటం మొదలగు కార్యక్రమాలు చేపట్టనున్నామని తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో పాఠశాల స్థాయిలో నిర్దేశించిన కృత్యాలను నిర్వహించి పాఠశాల స్థాయి బాలమేళాను నిర్వహించాలని, పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కాంప్లెక్స్ స్థాయికి తీసుకువచ్చి కాంప్లెక్స్ స్థాయిలో బాలమేళాను నిర్వహించాలని తెలిపారు. ప్రతి కాంప్లెక్స్ స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచిన పాఠశాలలను గుర్తించి వాటిని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ద్వారా సత్కరించనున్నామని, అదేవిధంగా మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలను గుర్తించి జిల్లా స్థాయిలో జరిగే బాలమేళాలో వారిని సత్కరించనున్నామని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, సమన్వయంతో సమర్థవంతంగా పనిచేసే బాలమేళాను విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ పాల్గొన్నారు

# చదువు అన్నీ నేర్పించలేదు

■ **శేషన్ వివరించిన అనుభవ గాథ**







**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 3:** టీఎన్ శేషన్ ముఖ్య ఎన్నికల కమిషనర్‌గా ఉండగా, భార్యతో కలిసి పిక్నిక్ కై ఉత్తర ప్రదేశ్‌లో ఒక ప్రదేశానికి వెళుతున్నారు. మార్గమధ్యలో పిచ్చుక గూళ్ళతో నిండిన పెద్ద మామిడి తోటను వారు చూశారు. అవి చూసి ముచ్చటపడిన శేషన్ భార్య రెండు గూళ్ళను ఇంటికి తీసుకెళ్లాలనుకుంది. సమీపంలో ఆవులను మేపుతున్న ఒక యువకుడిని, పోలీసు ఎస్కార్ట్ వారితో పిలిపించి, పిచ్చుక గూళ్ళను తీసిస్తే, రూ.10 ఇస్తామని ఆశ చూపారు. ఆ కుర్రవాడు ఒప్పుకోక పోవడంతో, రేటు పెంచి రూ. 50 ఇస్తామన్నారు. శేషన్ వెంట ఉన్న పోలీసులు కూడా స్వామి భక్తితో గూళ్ళు తియ్యమని యువకుడిని ఆదేశించారు. అయినా తొణకని, బెదరని ఆ యువకుడు మీరు రూ. 50 కాదు, ఎంత ఇచ్చినా, పిచ్చుక గూళ్ళను తీసి ఇవ్వలేనని ఆ యువకుడు సమాధానమిచ్చాడు. నేను మీరిచ్చే డబ్బుకు ఆశపడి ఆ పిచ్చుక గూళ్ళను తొలగిస్తే, ఆ గూళ్ళ లోపల ఉండే, పిల్ల పిచ్చుకలు ఏమి కావాలి ? అలాగే సాయంత్రం తల్లి పిచ్చుక, పిల్లలకు ఆహారం తీసుకు వచ్చినప్పుడు పిల్లలు కనిపించక పోతే ఎంత బాధపడుతుంది అన్నాడు. ఇది విన్న శేషన్ దంపతులు షాక్ అయ్యారు. అవాక్కైనా శేషన్ నా స్థానం, నాహోదా, నా సర్వీసు, నా చదువు, నా ఐఏఎస్ అన్నీ కూడా, ఆ ఆవులను కాసే యువకుని విజ్ఞత ముందు ఎందుకు కొరగావనిపించిదని, తిరిగి వచ్చిన తరువాత కూడా ఈ సంఘటన మమ్మల్ని అపరాధభావంతో రోజుల తరబడి వెంటాడుతూనే ఉందన్నారు. విద్య, స్థానం లేదా సాంఘిక హోదా అన్నవి మానవత్వం యొక్క కొలతల ముందు దిగదుడుపే అన్నారు. శేషన్ కూర్చున్న కుర్చీని బట్టి ఉన్నత స్థితిలో ఉంటామని అనుకోవడం భ్రమించడమే అవుతుంది. వ్యక్తిత్వం విజ్ఞత అనేవి మనం ఉన్న పదవులను, ఉన్నతాధికారాలను బట్టి వచ్చేవి కావు. మనిషి యొక్క వ్యక్తిత్వం విజ్ఞత వల్ల కూర్చున్న పదవికే గౌరవం వచ్చేలా ఉండాలి కానీ, పదవి వల్ల మనిషికి ఉన్నత గౌరవం లభిస్తుందని అనుకోవడం, పదవితో ఏమైనా చేయొచ్చని అనుకోవడం అహంకారంతో కూడిన మూర?త్వమే అవుతుంది. ఆ ఆవులను కాసే యువకుడి లాగా విజ్ఞత కలిగిన యువత నేటికీ సమాజంలో ఉన్నారు. ఉన్నత స్థాయిలో ఉంటే సమాజంలో పదిమందికి ఉపయోగపడేలా మంచి చేయాలి, సమాజ హితం కోరాలి, అంతేగాని చెప్పుడు మాటలు నమ్మి, తప్పుడు ఆలోచనలు చేసి, విజ్ఞత లేకుండా నిర్ణయాలు తీసుకోకూడదు. మేనేజ్‌మెంట్ సెమినార్‌లో అక్కడి విద్యార్థులకు టిఎన్ శేషన్ వివరించిన ఒక అతి గొప్ప అనుభవం ఇది. **కల్లూరు రిపోర్టర్ డిఎస్ వర్మారావు**

# సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయండి

## కోరుతున్న మండల ప్రజలు




**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 3:** కల్లూరు మండలంలో ఆయా ముఖ్య కార్యాలయాల్లో, వివిధ శాఖల్లో విధులు నిర్వర్తిస్తున్న కొందరు అధికారులు గడువు ముగిసినా, అక్కడే తిష్ఠ వేసి దీర్ఘకాలంగా కొనసాగుతున్నారని, అట్టి వరిని వెంటనే బదిలీ చేయాలని మండల ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్ల తరబడి ఒకే చోట వీధులు నిర్వర్తించటంపై, సుదీర్ఘకాలంగా తిష్ఠ వేయడంపై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జరిగిన బదిలీలలో కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులను విస్మరించి కొనసాగించడం ఏంటంటూ ప్రశ్నిస్తున్నారు. ఏ శాఖ కైనా నిబంధనలు ఉంటాయని, ఈ నిబంధనలను ఎందుకు పాటించట్లేదటూ పరోక్షంగా కొన్ని శాఖలపై తీవ్ర విమర్శలు చేశారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని, తిష్ట వేసిన అధికారుల శాఖను గుర్తించి వారిని బదిలీ చేయకపోతే, పూర్తి వివరాలతో వెల్లడిస్తామని, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

# ప్రొబేషనరీ ఎస్సైలకు పోస్టింగ్



**ఖమ్మం (క్రైం), నవభూమి, ఫిబ్రవరి 3:** తొమ్మిది మంది ప్రొబేషనరీ సబ్ ఇన్స్పెక్టర్లకు (సివిల్) ఐదు నెలల శిక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్లను కేటాయిస్తూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల ట్రైనీ ఎస్సైలుగా శిక్షణ పూర్తి చేసుకొని ఖమ్మం పోలీస్ కమిషనరేట్ కు రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అప్పగించిన శాఖపరమైన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని అకాంక్షించారు. పోస్టింగ్ పొందిన వారి వివరాలు. బదావత్ హరి కృష్ణ – ఖమ్మం రూరల్ మెడమ్ తేజస్వర్ రెడ్డి –రఘునాథపాలెం గడ్డాల అశోక్ కుమార్ – సత్తుపల్లి రామాకృష్ణ పోడిలి – ఖమ్మం వన్ టౌన్ వెంపతి పవన్– వైరా కొండా సురేష్ –ఖమ్మం త్రీ టౌన్ భనోతు వెంకటేష్ – తల్లాడ వానంపల్లి రమేష్ – ఖమ్మం టూ టౌన్ సైని నావితా – ఖానాపురం హావేలి

# మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు పెంచండి

**జూలూరుపాడు,ఫిబ్రవరి 03 (నవభూమి ప్రతినిధి)–** మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికుల మండల మహాసభ జరిగింది.వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి మాట్లడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని వారికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. వంట షెడ్లు నిర్మించి గ్యాస్ వసతులు కల్పించాలని కోరారు.ఈ మహాసభలో పాల్వంచ మండల కార్యదర్శి ప్రభావతి, సుజాతనగర్ మండల కార్యదర్శి వహీదా, ముదిగొండ లక్ష్మి,కొరివి ఇందిర,సత్యవతి,మంగమ్మ సుశీల తదితరులు పాల్గొన్నారు



# యుద్ధకళ నేర్చుకుంటే ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యం వరిస్తుంది

## ■ చదువుకునే విద్యార్థినిలకు కరాటే నేర్చుకోవడం వల్ల భవిష్యత్ ఉంటుంది

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 3:** జాతీయ స్థాయి కరాటే పోటీలు ఆదివారం స్థానిక వర్తక సంఘం భవనం ఛాంబర్ అఫ్ కామర్స్ కామర్స్ లో సైదులు కరాటే స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం 3 టౌన్ సిఐ టి రమేష్ ప్రారంభించగా ట్రాఫిక్ సీఐ–2 సాంబశివరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమానికి తుమ్మల యుగంధర్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. సుమారుగా 50 పాఠశాలల నుండి 1000 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీలలో పాల్గొన్నారు. బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ గర్ల్స్ ఎస్కే రిజహర్ గెలుపొందగా, బాయ్స్ ఎస్.కె ఆదిల్ పాషా బ్లాక్ బెల్ట్ గ్రాండ్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఈ పోటీలకు న్యూ విక్టరీ టాలెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ బొల్లా మోహన్ రెడ్డి, బొల్లా రమేష్ రెడ్డి లు సహాయ సహకారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్స్ రాము, బాబు,



గఫూర్, సందేశ్, వీరన్న, ఖాసీంతో పాటు పలువురు కరాటే మాస్టర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ చదువుకునే విద్యార్థినిలకు కరాటే భవిష్యత్ లో ఉపయోగపడుతుందని, ఇది శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందని, చిన్నపిల్లలకు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందడానికి అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు. కరాటే అనేది అన్ని వయసుల వారికి ఉపయోగపడే క్రమశిక్షణ, ఫిట్నెస్ నియమావళి ఆత్మరక్షణ యొక్క ఒక రూపాన్ని పొందుపరుస్తుందని తెలిపారు









# ట్రైబల్ మ్యూజియం ప్రారంభోత్సవానికి ప్రణాళిక సిద్ధం

## ■ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించిన ఐటీడీఏ పీవో బి రాహుల్





**భద్రాచలం జనవరి 2 నవభూమి ప్రతినిధి:** ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను త్వరలో ప్రారంభానికి ప్రణాళికలు రూపొందిస్తున్నందున మ్యూజియం ప్రాంగణం, లోపల ఉన్న సామానులను పూర్తిస్థాయిలో అమర్చి కాళీ ఉన్న ప్రదేశాలలో కళాఖండాలకు సంబంధించిన పెయింటింగ్ డిజైన్ గా వేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నాడు రాత్రి ఐటీడీఏ ప్రాంగణంలోని మ్యూజియమును ఆయన సందర్శించారు. సందర్శకుల కోసం బోటింగుకు ఏర్పాటు చేసిన చెరువులు పరిశీలించారు. ప్రస్తుతం చెరువు మరమ్మత్తుల పనులు పూర్తయినందున దానిలో నీరు నింపి అవి ఇంకిపోకుండా చూడాలని, చెరువు చుట్టూ పరిసరాలలో అందమైన పూల మొక్కలు కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియంలోపల ఉన్న వస్తువులను పరిశీలించి పర్యాటకులకు ఆకర్షించేలా అందమైన పెయింటింగ్ డిజైన్స్ వేయించాలని, పర్యాటకులకు తెలిసే విధంగా ప్రతి వస్తువు యొక్క ఆచార వ్యవహారాలకు సంబంధించిన చరిత్ర రాయించాలని అన్నారు. పాతకాలపు గడ్డిగుడిసెలు ఏర్పాటు చేసిన చోట మట్టితో తయారుచేసిన ఫ్లోరింగ్ ఏర్పాటు చేసి అందంగా ముగ్గులు వేయించాలని, పాతకాలపు గిరిజనులు గడ్డి ఇండ్లలో ఏ విధంగా నివసించారో వాటికి సంబంధించిన చిత్రాలను పొందుపరచాలని అన్నారు. పర్యాటకుల సందర్శన కోసం ముస్తాబు చేస్తున్న మ్యూజియం ఆకర్షణ కలిగే విధంగా మ్యూజియంలో కూడా ఎక్కడా ఖాళీ ప్లేస్ ఉన్న గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ తో పాటు గిరిజనులు సమయం దొరికినప్పుడు పెద్దలు కూర్చొని రచ్చబండను కూడా అందంగ తయారు చేయించాలని, ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయి పనులు అయిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, మ్యూజియం నిర్వాహకుడు వీరాస్వామి, ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బంది పాల్గొన్నారు.

## సొసైటీల ద్వారా ఇళ్ల స్థలాల కేటాయింపు కుదరదు.. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యం

### ఏవిధంగా ఇవ్వవచ్చో నిపుణుల ద్వారా చర్చ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక ప్రక్రియ వేగవంతం జర్నలిస్టులతో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 3:** సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎటువంటి సొసైటీల ద్వారానైనా ఇళ్ల స్థలాలు ఇవ్వడం కుదరదని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఏ విధంగా ఇవ్వవచ్చు అనే అంశాన్ని ప్రభుత్వ, ప్రభుత్వేతర నిపుణుల ద్వారా చర్చించి ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక అన్ని విషయాలు వెల్లడిస్తామన్నారు. ఖమ్మంలోని క్యాంప్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌ను జర్నలిస్టుల బృందం సోమవారం కలిసింది. ఈ క్రమంలో నిపుణులతో ప్రాథమికంగా చర్చించారు. కోడ్ ముగిశాక వేగంగా ఇళ్ల స్థలాల ప్రక్రియ చేపడుతామని స్పష్టం చేశారు. ఇండ్ల స్థలాల అంశంలో ఖమ్మం అదనపు కలెక్టర్‌ను కలిసిన వారిలో బ్యూరో ఇన్ చార్జీలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కొత్తపల్లి శ్రీనివాస రెడ్డి, కూరాకుల గోపి, ఆవుల శ్రీనివాస్, కొత్త యాకేష్, రిపోర్టర్లు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుభాన్ తదితరులు ఉన్నారు

## సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి అభినందనలు

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 3:** సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన జాన్ వెస్లీని ఖమ్మం సిపిఎం పార్టీ కార్యాలయంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్, మాల మహానాడు సీనియర్ నేత గుంతెటి వీరభద్రం శాలువాతో సత్కరించి అభినందించారు. జాన్ వెస్లీ కెవిపిఎస్ లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా దళితుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, నేడు రాష్ట్ర పార్టీ నేతగా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహిస్తారని గుంతేటి, లింగాల ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు





# ఖమ్మంలో వాహ్ అర్చిత నారాయణం

- ఖమ్మంలో అర్చిత నారాయణం డిజైనర్ స్టూడియో తొలి ఔట్ లెట్‌ను ప్రారంభించిన మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్, ప్రముఖ సినీ గాయని గీతామాధురి
- సినీ ఇండస్ట్రీలో హీరో హీరోయిన్లకు డ్రెస్సింగ్ డిజైనింగ్‌లో పేరుగాంచిన అర్చిత నారాయణం
- ఖమ్మంలో అందుబాటులోకి ఫ్రాంచైజీ సేవలు

**ఖమ్మంనగరం, నవభూమి, జనవరి3:** వినూత్న డిజైన్లకు యువతులు మహిళలు యువకులు నచ్చే విధంగా మెచ్చే విధంగా స్టిచ్చింగ్ తో వివిధ డిజైన్లతో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ తర్వాత ఖమ్మంకు, ఈ ఔట్ లెట్ ను పరిచయం చేయడం ఖమ్మంలోని వెంకటేశ్వర్లు, మాధవిలు ఫ్రాంచైజీ తీసుకురావడం అభినందనీయమని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్, ప్రముఖ సినీ నేపథ్య గాయని గీతా మాధురి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని పింక్స్ అండ్ బ్లూస్, దమ్ రో ఫర్నిచర్స్, స్లామ్ లైఫ్ స్టైల్ ఫిట్నెస్ స్టూడియో భవన సముదాయంలో నూతన అర్చిత నారాయణం డిజైనింగ్ స్టూడియో ఔట్ లెట్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. గతంలో మనకు నచ్చిన రెడీమెడ్ దుస్తులను కొనుగోలు చేసుకుని, దర్జీ వద్దకు వెళ్లి, తమకు నచ్చిన మోడల్స్ లలో కుట్టించుకొని, ఆయా వేడుకలకు వెళ్లే వారిని చూసేవారమని, అదేవిధంగా రెడీమేడ్ షాపులలో రెడీమేడ్ డ్రెస్ లను ఆయా షోరూంలో నేరుగా కొనుగోలు చేసుకుని వివిధ వేడుకలలో వెళ్లే వారిని కూడా చూసేవారమని ఇప్పుడు ట్రెండ్ మారిందని, పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కంప్యూటర్ యుగంలో టెక్నాలజీకే రంగులు అద్దినట్లుగా వివిధ డిజైనింగ్ లు, అదే విధంగా బొటిక్ తరహాలో నూతన ఒరవడికి అర్చిత నారాయణం శ్రీకారం చుట్టిందని అన్నారు. బ్రాండెడ్, తేలికైన దుస్తులకు వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా వినూత్న డిజైన్లతో వివాహ శుభకార్య వేడుకలలో ఔరా అనిపించే విధంగా అర్చిత నారాయణ%శీ% డిజైనింగ్ స్టూడియో తన ముద్రను వేసుకుందని అన్నారు. హైదరాబాద్ తర్వాత ఇది ఫస్ట్ ఔట్ లెట్ బ్రాంచ్ అని, మనకు కావలసిన డిజైన్లను స్టిచింగ్ చేసి ఇవ్వడం అర్చిత నారాయణం డిజైనింగ్ స్టూడియో ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయం అని వారన్నారు. వినియోగదారులకు కావలసిన ఫ్యాబ్రిక్ ని తమ ఫోన్లో వారికి నచ్చిన డిజైన్ ను చూపుతూ, ఇక్కడ దుస్తులు కొనుగోలు చేసిన వారికి ఈ ఔట్ లెట్ సేవలు అందిస్తుందని చెప్పారు. డ్రెస్సెస్, సారీస్, వోణీలు, లెహంగాస్, మెన్స్ వేర్, కోట్స్, బ్లేజర్స్, కిడ్స్ వేర్ వివిధ డిజన్లతో ఈ ఆర్చిత డిజైన్స్ స్టూడియో ఇపుడు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలతో పాటు సమీప జిల్లాలు సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, నల్లగొండ,జిల్లాల వాసులు ఈ అర్చిత నారాయణం డిజైనింగ్ స్టూడియో వెంకటేశ్వర్లు, మాధవిలకు ఈ ఔట్ లెట్ ద్వారా మరో వస్త్ర వ్యాపార రంగంలోకి అడుగు పెట్టే సేవలు అందించడం శుభసూచకమని వారన్నారు. అనంతరం సినీ నేపథ్య గాయని గీతా మాధురి లైఫ్ స్టైల్ ఫిట్నెస్ స్టూడియో జిమ్ ను సందర్శించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 21వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ళ అంజిరెడ్డి, సీనియర్ నాయకులు మమతర్షిప్ మహమ్మద్ ఆశ్రీఫ్, సలీం, డాక్టర్ కరీం తదితరులు పాల్గొన్నారు.









# సామూహిక అక్షరాభ్యాసం..చక్కని కార్యక్రమం

- న్యాయమూర్తి భానుమతి





**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** సామూహిక అక్షరాభ్యాసం ఓ చక్కని కార్యక్రమం అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని న్యాయమూర్తి జి. భానుమతి అన్నారు. సోమవారం కొత్తగూడెం లోని 34వ వార్డు లో శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ లో వసంత పంచమి సందర్భంగా నిర్వహించిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, డాక్టర్ భవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ చిన్నారులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. విద్య అనేది నేటి రోజుల్లో చాలా కీలకమైనదని, చదువుతోనే ఉన్నత స్థానానికి అధిరోహించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, శ్రీ సరస్వతీ శిశు మందిర్ స్కూల్ ప్రెసిడెంట్ పిల్లి రాజేశ్వరరావు, సెక్రటరీ నాగభూషణ్, పాఠశాల హెచ్. ఎం. స్రవంతి, రజిత పారా లీగల్ వాలంటీర్స్ అమడగాని రాజకుమారి, భాగ్య, ఎస్కే భాను, పాఠశాల టీచర్స్, పేరెంట్స్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# కొల్లి గోపమ్మకు పలువురు ప్రముఖుల నివాళి







**జూలురుపాడు,ఫిబ్రవరి 03 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని కాకర్ల గ్రామానికి చెందిన ఎం ఆర్ పి యస్ జిల్లా నాయకులు చెంగల గురునాధం సోదరి కొల్లి గోపమ్మ ఇటీవల మరణించారు. సోమవారం జరిగిన దశ దిన కార్య క్రమంలో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని ఘన నివాళి అర్పించారు.నివాళి అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అల్లాడి నరసింహ రావు,వేల్పుల నరసింహారావు,మిరియాల కిరణ్, పొన్నెకంటి సతీష్,జిడుగు రాఘవ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లంకి సత్య నారాయణ,చావా వెంకట రామారావు,రాంమూర్తి,సి పి ఐ నాయకులు చంద్ర నరేంద్ర,నాగుల్ మీరా,చాంద్ పాషా, మాదిగ జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు, ఎం ఆర్ పి యస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న, మాల మహానాడు నాయకులు ప్రభాకర్,తిరుపతి తది తరులు పాల్గొన్నారు.

# బాబు ప్రాణాలు కాపాడినందుకు జీవితాంతం రుణపడి ఉంటాం

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సన్మానం



**దమ్మపేట ఫిబ్రవరి 3 నవభూమి:** అశ్వారావుపేట మండలం అచ్యుతాపురానికి చెందిన ఆవుల చెన్నారావు విజయదుర్గ దంపతుల నాలుగు సంవత్సరాల కుమారుడు కిరణ్ సంజయ్ గుండెసంబంధిత వ్యాధితో బాధపడుతూ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ని సంప్రదించగా హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ట్రీట్మెంట్ కి అయ్యే ఖర్చు ఐదు లక్షలరూపాయలు ఎల్ఓసి మంజూరు చేసి ఓపెన్ హార్ట్ సర్జరీకి కృషిచేసి బాబు ప్రాణాలు కాపాడినందుకు కృతజ్ఞతతో కిరణ్ సంజయ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ను సోమవారం గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు.

# గాంధారి ఖిల్లా జాతర ప్రాంతాన్ని పరిశీలించిన డీసీపీ

**రామకృష్ణాపూర్–నవభూమి–** పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట గ్రామపంచాయతీ లోని గాంధారి ఖిల్లా జాతర ఈనెల 14,15 ,16 తేదీల్లో నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా సోమవారం జాతర ప్రాంతాన్ని మంచిర్యాల జిల్లా డిసిపి ఏ భాస్కర్, బెల్లంపల్లి సబ్ డివిజన్ ఏసిపి రవికుమార్, మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ జాతర పరిసరాలను పరిశీలించారు.

# శ్రీ పంచమి సందర్భంగా ఘనంగా సామూహిక సరస్వతి పూజలు



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో సోమవారం శ్రీ పంచమి సందర్భంగా దేవాలయ ఆవరణలోని సరస్వతి దేవి ఆలయంలో సామూహిక సరస్వతి పూజలు దేవస్థానం అర్చకులచే నిర్వహించారు. ఈ పూజకార్యక్రమంలో 20 మంది 6 సంవత్సరాల లోపు చిన్నారులు వారి వారి తల్లిదండ్రుల తో పాల్గొని అక్షరాభ్యాసం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి అర్చకులు సిబ్బందిపాల్గొన్నారు. శ్రీ శివాలయంలో స్వామివారి ప్రతిష్ట మహా



కుంభాభిషేకం మహోత్సమునకు ముస్తాబు ముస్తాబవుతున్న పెద్దమ్మ తల్లి ఆలయం శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి)లో శ్రీశ్రీశ్రీ శివాలయములో స్వామివారి పరివార దేవత సాహిత జీవద్వజ దీక్ష ప్రతిష్టా పన శ్రీ కనకదుర్గ అమ్మవారి పంచమ పుష్కర కుంభాభిషేకం అన్నదాన సత్రము కళ్యాణ మండప ప్రారంభోత్సవ మహోత్సములు ఈనెల 6 నుండి 10 వరకు వైభవంగా నిర్వహించబడును. ఇందులో భాగంగా బహుళ ప్రచారం గ్రామాలలో పట్టణాలలో వాల్ పోస్టర్లు అంటించడం కరపత్రాలు పంచడం పెద్ద ఫ్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేయడం. లైటింగ్ అండ్ సౌండ్స్ యాగశాల నిర్మాణం, తాగునీరు వాడుక నీరు పారిశుద్ధ్యం, కరెంట్ సప్లై అన్ని శాఖల కు సమాచారం, బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

# గిరిజనుల నుండి వివిధ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ

## ■ ఐటిడిఏ పిఓ బి. రాహుల్

**భద్రాచలం జనవరి 3 నవభూమి ప్రతినిధి:** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలనుండి గిరిజన దర్బార్ లో అర్జీలు సమర్పించడానికి వచ్చే గిరిజనుల నుండి వివిధ సమస్యల గురించి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి విన్నవించడానికి వచ్చిన గిరిజనుల నుండి యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన అర్జీలు స్వీకరించారు. ఉపాధ్యాయుల ఎంఎల్సి ఎన్నికల కోడ్ ఉన్నందున గిరిజనుల సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను మాత్రమే స్వీకరించడం జరిగిందని అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్ కు ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల పట్టాల కొరకు, గిరి వికాసం ద్వారా సబ్సిడీపై కరెంటు, బోరు, మోటార్ల కొరకు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, అలాగే భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి బోరు, మోటార్లు ఇప్పించుట కొరకు, మారుమూల ప్రాంత గిరిజన గ్రామాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం, కరెంటు ఇప్పించుట కొరకు, సోలార్ విద్యుత్ సరఫరా ఇప్పించుట కొరకు, నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, వితంతు, ఒంటరి మహిళ, ఆసరా పెన్షన్లు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, అలాగే దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం



చేయించుకోవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో మరియు ఆన్లైన్ ద్వారా నమోదు చేయడం జరుగుతుందని, ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ ఉన్నందున, వివిధ సమస్యల గురించి అర్జీలు పెట్టిన గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, ఎస్ ఓ భాస్కర్, ఏపీఓ పవర్ వేణు, ఎస్ డి సి ఉదయ్ కుమార్, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, మేనేజర్ ఆదినారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్,ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, ఇతర విభాగాలకు చెందిన సిబ్బంది నవ్య, మమత, జోగారావు తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను త్వరగా ఇవ్వాలి

## ■ ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజుకు ఐఎన్‌టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ వినతి



**రుద్రంపూర్ ఫిబ్రవరి 3 నవభూమి:** సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ అయినా ఉద్యోగులకు, రిటైర్మెంట్ అనంతరం అందాల్సిన బెనిఫిట్స్ ఇవ్వడంలో చాలా జాప్యం జరుగుతున్నది, దీనివల్ల వారు ఆఫీసుల చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురవుతున్నారు, సమయానికి మెడికల్ కార్డు లేక అనారోగ్యంతో ఉన్నప్పుడు వారు ఇబ్బం ది పడుతున్నారు, కావున వారికి త్వరితగతి న బెనిఫిట్స్, మరియు మెడికల్ కార్డు త్వరగా ఇప్పించే విధంగా చూడాలని, రిటైర్మెంట్ కార్మికులకు



పెరిగిన రివైజ్డ్ పెన్షన్ తోపాటు, ఏరియర్స్ కూడా వెంటనే కట్టి ఇవ్వాలని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ ద్వారా డిమాండ్ చేస్తున్నామని, ఈ సమస్యను ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక ప్రసాద్ దృష్టికి తీసుకెళ్తామని రజాక్ తెలిపారు. జిఎం శాలెం రాజు సానుకూలంగా స్పందిస్తూ అన్ని పనులను త్వరగా అయ్యే విధంగా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ముక్కపాటివెంకటేశ్వరరావు, శివకేశవులు, పీఏ మూర్తి, ఐ ఎన్ టి యుసి నాయకులు ఎస్.కె గౌస్ ,భూటిక రాజేశ్వరరావు, రావి నాగేశ్వరావు, జిదుల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, పోచం శ్రీనివాస్, మల్లారం కొమరయ్య, రామారావు,చెన్న కేశవరావు, నాగార్జున, విప్లవ రెడ్డి, కాసర్ల సమ్మయ్య, చిలుక రాజయ్య, సిహెచ్ కుమార్ స్వామి, సత్తార్ భాష, సాగర్, కలవల శ్రీనివాస్, మురళి, సీతారామరాజు, కుమార్, రహీం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

## కేంద్ర బడ్జెట్ భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తుంది

## బిజెపి జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్



**అశ్వారావుపేట ఫిబ్రవరి 3 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ భారతీయుల ఆకాంక్షలను నెరవేరుస్తుందని, భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కె వి రంగా కిరణ్ అన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ అశ్వారావుపేట మండల కేంద్రంలో సోమవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బండారు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం కి ముఖ్యఅతిథిగా భద్రాద్రి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు కె వి రంగా కిరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశాభివృద్ధిని ప్రోత్సహించే ప్రజారంజక బడ్జెట్ అని హర్షం వ్యక్తం చేశారు. సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు, వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారన్నారు. వ్యక్తిగత ఆదాయ పన్ను 12 లక్షలకు మినహాయింపు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. ప్రజానుకూల బడ్జెట్ ను ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గం కన్వీనర్ గుట్టుపూల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి జల్లిపల్లి అరవింద్, మద్దాల దేవి, సోలాస పుష్కర్, చిట్టి శ్రవణ్, కలకోటి కృష్ణ, సీమకుర్తి సుబ్బరావు, మాటూరి విజయ్, శ్యాం, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# యస్‌సి వర్గీకరణపై అనుకూల ప్రకటన చేసిన ముఖ్యమంత్రికి పాలాభిషేకం

## మాదిగ జేపిసి జిల్లా జనరల్ సెక్రటరీ దేపంగి వెంకటరమణ



**అశ్వాపురం ఫిబ్రవరి 3 నవభూమి:** అశ్వాపురం మండలం మల్లెమడుగు గ్రామంలో యస్.సి వర్గీకరణ, అనుకూల కీలక ప్రకటన చేసిన,ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఫోటోకు సోమవారం పాలభిశేకం చేసిన మాదిగ జే.ఏ.సి.నాయకులు. ఈ సందర్భంగా దేపంగి వెంకటరమణ మాట్లాడుతూ యస్.సి వర్గీకరణ ఈ 2024 కులగనణ ఆధారంగా మాదిగలకు 12 రిజర్వేషన్ కల్పించాలని ముఖ్యమంత్రిని, తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి వర్గాన్ని కోరినారు. మాదిగ జేఏసి వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపు మేరకు ముఖ్యమంత్రికి పాలాభిషేకం చేసినామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే.ఏ.సి. గద్దల నర్సయ్య, నంద్ర వెంకటి, ఇస్సంపల్లి వెంకటి, కోప్పుల నరసింహారావు, రావులపల్లి నాగేశ్వరరావు, గౌడ్ల రవేషు బాబు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక, కర్షకులకు శాపంగా మారిన బిజెపి ప్రభుత్వ విధానాలు

- కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్మిక, కర్షక, శ్రామిక ప్రజలకు వ్యతిరేకం
- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక,ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పోతుగంటి లక్ష్మణ్ డిమాండ్



**ములకలపల్లి ఫిబ్రవరి 3 నవభూమి:** బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్టులను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకుడు పోతుగంటి లక్ష్మణ్.ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ కే యం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం సిపిఎం కార్యాలయంలో సిపిఎం,సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్మిక విధానాలను వ్యతిరేకించాలని నిరసిస్తూ ఫిబ్రవరి 5 న మండల కేంద్రంలోని జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని విద్యుత్ సంస్కరణ చట్టాన్ని సవరించాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ లో 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు కార్మికులకు అట్టడుగు వర్గాలకు తిరోగమనంగా ఉందని అది దేశ అభివృద్ధి కి శాపంగా ఉండనుందని విమర్శించారు. ప్రజల జీవితాలకు,శ్రామికుల బతుకుదెరువుకు శాపంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రమాదకరమైన విధానాలు అమలు జరిపేందుకు మరింత ప్రోత్సాహం ఉన్న ఈ బడ్జెటు ను దేశ ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలలో వేగంగా అమలుపరిచేందుకు ఓతమిచ్చేలా ఈ బడ్జెట్ రూపకల్పన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్రం సహకరిస్తామని బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదని అన్నారు. బడ్జెట్ లో కార్మికులకు రైతాంగానికి,వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వూకంటి రవికుమార్, నిమ్మల మధు, సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు యర్ర గొర్ల రామారావు, సత్రబోయిన వెంకటేశ్వర్లు, నకరికంటి నాగేశ్వరరావు, శనగని వినోద్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పులు వేల గొంతుకలు

## పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మార్పీఎస్ నాయకులు





**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 3 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట స్థానిక రింగ్ రోడ్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నందు. ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగే లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమం పోస్టర్ ను ఆవిష్కరించిన మండల నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకులు.. అలాగే కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు నార్లపాటి సుబ్బారావు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 7.తారీకున. హైదరాబాదులో జరిగే లక్షల డబ్బులు వేల గొంతుల కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు. పోరాడుతామని రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు ఏర్పడేలా ముందుకు సాగుతామని మందకృష్ణ మాదిగ ఏ ఉద్యమం చేపట్టిన అశ్వరావుపేట నుంచి మా వంతు అండదండగా ఉంటామని ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఎమ్మార్పీఎస్ కి సిపిఐ సలీం, మహిళ దిశ అధ్యక్షురాలు వేముల భారతి అశ్వారావుపేట నియోజకవర్గ ముస్లిం మైనార్టీ సంఘాలు. మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు జుజ్జువరపు శ్రీరామ్మూర్తి. కలపాల శ్రీనివాసరావు. నార్లపాటి శ్రీనివాసరావు. కోలేటి పకీరయ్య, అశోక్ మద్దాల దేవి, మహేష్, నాగరాజు సోమరాజు అశోక్ దివాకర్ ,రాంబాబు గడ్డం ప్రవీణ్, నాగమహేశ్వరరావు, సుదర్శన్, హరికృష్ణ ఆనంద్, బన్ను, సోమరాజు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ జగదాంబ భవాని మాత,

# శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షికోత్సవం



**వికారాబాద్ ఫిబ్రవరి 3 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ మండలం వెంకటాపూర్ తాండాలో జరిగిన శ్రీశ్రీశ్రీ జగదాంబ భవాని మాత మరియు శ్రీ శ్రీ శ్రీ జగద్గురు సేవాలాల్ మహారాజ్ వారి 18వ వార్షిక మహోత్సవంలో పాల్గొని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఆయనకు ఆలయ కమిటీ ధర్మకర్త డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆలయ కమిటీ ఇన్చార్జి పరశురాం నాయక్ గిరిజన సంప్రదాయాలతో ఘనంగా స్వాగతం పలికారు తరువాత అనంతగిరిపల్లి లోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ ముఖద్వారాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వాదాలు పొందారు గిరిజన నృత్యాలతో ఆటపాటలతో భాజా బజన్ శ్రీ లతో చిన్న పెద్ద తారతమ్యం లేకుండా గ్రామస్తులంతా ముక్తకంఠంతో భవాని మాతకు జై అంటు నినాదాలు చేస్తూ సేవాలాల్ మహారాజ్ కి జై అనే శ్లోకాలు గ్రామంలో దద్దరిల్లాయి వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వెంకటాపూర్ తండా భక్తి పార్వతంలో మునిగిపోయింది ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ అతిథిలను గౌరవంగా సన్మానిస్తూ శివశక్తి పీఠాధిపతి శంకర స్వామి వారికి ఆశీర్వదించి పూలమాల సమర్పించారు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రధాన పురోహితుడు మల్లేశం స్వామి సిద్దేశ్వర స్వామి శివతేజ స్వామి మల్లికార్జున స్వామి చైతన్య స్వామి ఆధ్వర్యంలో మూడు రోజులపాటు రాత్రి పగలు అమ్మవారికి పూజా కార్యక్రమాలు సమర్పించారు దూర ప్రాంతాలకు వచ్చిన భక్తులకు డిసిసిబి డైరెక్టర్ ఎన్ కిషన్ నాయక్ ఆలయ కమిటీ ఇన్చార్జి పరశురాం నాయక్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు దైవచింతలలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకొని జీవితాన్ని సకల సంతోషాలతో గడపాలని స్పీకర్ సూచించారు

# చాతర్ల వెంకన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం





**అశ్వాపురం ఫిబ్రవరి 3 నవభూమి:** అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన చాతర్ల వెంకన్న మొండికుంట గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందినారు ఈ విషయం తెలుసుకొని ఎమ్మెల్యే సోమవారం వారి స్వగృహానికి వెళ్లి వెంకన్న పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పి ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమానికి అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

# వేర్వేరుగా స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు




**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశాలు వేర్వేరుగా ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పాల్గొన్నారు. ముందుగా కొత్తగూడెం ఏరియాకు ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను రక్షణతో సాధించడంలో తమ వంతు సహాయం అందిస్తున్న గుర్తింపు ప్రాతినిధ్య సంఘ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం యొక్క స్ట్రక్చర్ కమిటీ సభ్యులు అందజేసిన డిమాండ్లను జిఎం కమిటీ సమావేశంలో హాజరైనటువంటి సంబంధిత అధికారులతో చర్చించి వారి డిమాండ్ల యొక్క అమలుకు సాధ్య సాధ్యలను పరిశీలించి ఏరియా పరిధిలో పరిష్కరించదగిన డిమాండ్లను వీలైనంత తొందరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ తో ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ కమిటీ నందు కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి సముద్రాల సుధాకర్ పాల్గొన్నారు. ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి స్ట్రక్చర్ కమిటీ నందు వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సత్తుపల్లి ఏరియా ప్రతినిధి చెన్నకేశవరావు పాల్గొన్నారు. యాజమాన్య ప్రతినిధులుగా ఎస్ఓటు జిఎం జివి.కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, ఏజెంట్ పద్మావతి ఖని బి రవీందర్, డీజీఎం(పర్సనల్) బి. శివకేశవరావు, జె.వి.ఆర్ ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎన్ వి ఆర్ ప్రహ్లాద్, డిజిఎం (ఈ ఎం) జే వి ఆర్ సి హెచ్ పి కే సోమశేఖర రావు, డిజిఎం (ఐ ఈ డి) ఎన్.యోహాన్, డిజిఎం (ఈ ఎం) ఏరియా వర్క్ షాప్ టి శ్రీకాంత్, మెడికల్ సూపర్డెంట్ ఎం. పరశురాములు, సీనియర్ పిఓలు మజ్జి మురళి, కే దేవదాస్, విజయ సందీప్ పాల్గొన్నారు

# బాదావత్ సీతారాముల దౌర్జన్యాలను అరికట్టాలి

## ■ చుంచుపల్లి తహసీల్దార్ వినతి





**రుద్రంపూర్ ఫిబ్రవరి3 నవభూమి:** అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, చుంచుపల్లి మండల తాసీల్దార్ కి విన్నవించుకున్న బాధితులు. చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో 137 సర్వే నెంబర్ లో కొన్ని సంవత్సరాల క్రితం ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసి, నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేయడం, అక్రమంగా ప్లాట్ లను ఆక్రమించుకొని దౌర్జన్యంగా యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్న బాధావత్ సీతారాం ఆయన అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, కోర్టుదిక్కర్న కు పాల్పడుతూ అక్రమంగా అనేకమంది ప్లాట్లను ఆక్రమించుకొని బాధితులను తీవ్రంగా ఇబ్బందులు పెడుతూ, అడ్డుకోపోయినా వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్న సీతారాములు, అయన అనుచరులపై తక్షణమే చర్యలు తీసుకొని మా ప్లాట్లను మాకు ఇప్పించాలని బాధితులు సోమవారం నాడు చుంచుపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ పి కృష్ణ కి, గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సీతారాముల అరాచకాలకి అడ్డు అదుపు లేకుండా పోయిందని, ఇప్పటికైనా ఆయన ఆగడాలు ఆగుతాయని బాధితులకు న్యాయం జరుగుతుందని ఎంతో ఆశ తో ఉన్నామని అన్నారు. గత నాలుగైదు నెలల నుండి సీతారాములు కోర్టు వివాదంలో భూమి ఉన్నప్పటికీ భూమి నేనే గెలిచాను అని తప్పుడు కాగితాల సృష్టించి బాధితుల భూములను ఇతరులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నాడని, రాత్రికి రాత్రే మా రూములను కూల్చివేసి దౌర్జన్యంగా రాత్రి వేళలో కొంతమంది అరాచక గ్యాంగ్ ను అడ్డుపెట్టుకొని అక్రమ నిర్మాణాలను చేస్తున్నారని, దీనిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాధితుల తరఫున రేణిగుంట్ల రవిచంద్ర ప్రసాద్, ఉకంటి ప్రసాద్, పాయం వెంకన్న, సయ్యద్ అలీ, ఖాజా, చారి, రాయమల్లు బండారామిరెడ్డి పాల్గొన్నారు.

# కేటీపీఎస్ ఏడో దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్‌ను కలిసిన టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్





**పాల్వంచ ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ ఏడవ దశ ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా సోమవారం అధికార, భాద్యతలు చేపట్టిన కె శ్రీనివాస్ బాబు ను తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం %ఎ% -58 యూనియన్ ఆధ్వర్యంలో టిఆర్వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవలే ఏడవ దశ చీఫ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న పాలకుర్తి వెంకటేశ్వరావు పదవీ విరమణ చేసిన విషయం తెలిసిందే. అయితే కేటీపీఎస్ ఏడవ దశ కు ఇంచార్జ్ చీఫ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన కె శ్రీనివాస్ బాబు ను, రమేష్, తన సహచర యూనియన్ భాద్యులతో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛములు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ ఏడవ దశ రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు దెంచనాల రాంబాబు, ముత్యాల రాంబాబు, జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, ఎండీ అమీన్, సల్లం పరమేష్, ఎస్కే మల్సూర్, రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారం దాసు వెంకటేశ్వర్లు, రీజినల్ వైస్ ప్రెసిడెంట్స్ రషీదాబాను, మేరెడ్డి వేమారెడ్డి, రీజనల్ ట్రెజరర్ అచ్చుకోటిలింగం, ఆర్టిజన్ నాయకులు జగదీష్, అనిగంటి కృష్ణ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు అందచేశారు

# విద్యాశాఖకు తలనొప్పిగా మారిన అనుమతులు

## ■ జిల్లా కలెక్టర్ వద్దకు వెళ్ళిన సమస్య

**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** ఓ స్కూలుకు సంబంధించి భవన యాజమాన్యానికి, ఆ స్కూల్ యాజమాన్యానికి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం రెండేళ్ల క్రితమే స్కూలు ఖాళీ అయింది. ఈ మేరకు రాతపూర్వకంగా ఒప్పందం జరిగిపోయింది. అయితే సదరు స్కూల్ కి సంబంధించి పరిధిలోని ప్రిమిసెస్ పాత డోర్ నెంబర్ లోనే చూపిస్తూ ఆ స్కూల్లో వేరేచోట నడుపుతున్న కూడా విద్యాశాఖ అధికారులు నిద్రపోతున్నట్టు ఈ తతంగాన్ని బట్టి అర్థమవుతుంది. కొత్తగూడెం పట్టణంలోని మేదర్ బస్తీలో రాగ స్కూల్ పేరుతో ఓ భవనంలో స్కూల్ నడుస్తుండేది. అయితే భవన యజమాని స్వర్గీయ రామ్ మార్ జకోటియా కుమారుడు హంసరాజ్ ఆ భవనాన్ని ఖాళి చేయించారు. అయితే ఇదే భవనానికి వెనుక ఉన్న మరో భవనంలో రారా స్కూల్ ను ప్రస్తుతం నడుపుతున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు దీన్ని ఇంతవరకు గమనించకపోవడం విశేషం. అంతేకాకుండా పాఠశాల యజమాన్యం సైతం పాత డోర్ నెంబర్ లోనే పాత భవనం ఖాళీ చేసినప్పటికీ కొత్త భవనంలోకి పాఠశాలను మార్చినప్పటికీ అడ్రస్ మార్చకపోవడం విశేషం. దీనికి సంబంధించి విద్యాశాఖ నుండి ముందస్తు లేదా తర్వాత అయినా అనుమతి తీసుకోకుండానే రెండేళ్లుగా కొత్త భవనంలో పాఠాలు కొనసాగిస్తున్నారు. తాజాగా పాత భవనానికి సంబంధించి ఒక ఎడ్యుకేషనల్ సొసైటీని ఎస్ఆర్కేటి పేరుతో రిజిస్టర్ చేసి అందులో పాఠశాలకు అన్ని అనుమతులు విద్యాశాఖ నుండి తీసుకున్నారు. అయినప్పటికీ ఈ విషయాన్ని సైతం విద్యాశాఖ అధికారులు గుర్తించకపోవడం విశేషం. దీన్నిబట్టి పాత అనుమతి, ప్రస్తుతం ఎస్ఆర్కేటి ఎడ్యుకేషనల్ సొసైటీకి ఇచ్చిన అనుమతి ఒకే భవనంలో ఉండడంతో, విద్యాశాఖ అధికారులు దాన్ని సైతం గమనించలేదు. దీంతో ప్రస్తుతం ఈ వ్యవహారం విద్యాశాఖ అధికారులకు తలనొప్పిగా మారింది. రెండేళ్లుగా స్కూల్లో తనిఖీ చేయకపోవడం, లేదా తనిఖీ చేసిన పూర్వ మండల విద్యాశాఖ అధికారి మనకెందుకులే అన్న తీరుగా వ్యవహరించడం వల్ల పాఠశాల మరో భవనం లోకి మార్చినప్పటికీ ఇంతవరకు దానికి సంబంధించిన అనుమతులు తీసుకోపోవడం, పాత అనుమతి రద్దు చేసుకోకపోవడం విశేషం. దీనికి సంబంధించి కలెక్టర్ వద్దకు ఫిర్యాదులు వెళ్లాయి. అలాగే డీఈవో దగ్గర సైతం ఈ రెండు అంశాలకు సంబంధించి ఫిర్యాదులు వెళ్లాయి. ఇంతవరకు విద్యాశాఖ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ పాత భవనంలోనే పాఠశాల నడుస్తున్నట్టు చూపటం, అధికారులు తగిన చర్యలు తీసుకొపోవడం విమర్శలకు తావిస్తోంది కొత్తగూడెం పట్టణం లో ప్రవేట్ పాఠశాలలపై తగిన దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఎక్స్ లెంట్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## చిన్నారుల చేత అక్షరాభ్యాసం చేయించిన ప్రిన్సిపాల్ లెనిన్




**అశ్వాపురం ఫిబ్రవరి 3 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని ఎక్స్ లెంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ లెనిన్ విజయ్ కుమార్ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసంత పంచమి వేడుకల్లో పండితుల మంత్రోచ్చారణల మధ్య తల్లిదండ్రులు చిన్నారులు భక్తిశ్రద్ధలతో అక్షరాభ్యాసం నిర్వహించామని మండలంలోని అన్ని గ్రామాల నుంచి తల్లిదండ్రులు అత్యధికంగా పాల్గొన్నారని అన్నారు. కార్యక్రమా అనంతరం నూతనంగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పలకలు, పుస్తకాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో సోమవారం పలు దశదిన కర్మల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచ ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** సోమవారం పాల్వంచలో జరిగిన పలు దశదిన కర్మల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, సంతాపం తెలిపారు. స్థానిక నవభారత్ సోనియానగర్ లో పరిటాల విష్ణుమూర్తి, పరిటాల వెంకటేశ్వర్లు సోదరుడు జోగారావు దశదిన కర్మల్లో కొత్వాల పాల్గొని, సంతాపం వ్యక్తం చేశారు. స్థానిక ఐదవ వార్డు గాంధీనగర్ లో అరిగెల రమేష్ తల్లి దశదిన కర్మల్లో అయన పాల్గొన్నారు. పాత పాల్వంచ నివాసి రాంశెట్టి బాబూరావు భార్య దశదిన కర్మల్లో పాల్గొని, సంతాపం తెలిపారు. పాత పాల్వంచ నివాసి యడ్ల హరినాథ్ కొడుకు దశదిన కర్మల్లో పాల్గొని, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు కొత్తపల్లి సోమయ్య, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, శివ, అజిత్ తదితరులు పాల్గొన్నారు





# జాతి బిడ్డల భవిష్యత్తుపై మోగాలి డప్పుల మోత

**చర్ల ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం, సి.ఆర్. కాలనీ గ్రామంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమాన్ని జయప్రదం చేయడం కోసం కార్యకర్త సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల సతీష్ మాదిగ, కూరపాటి వీర్రాజు మాదిగలు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా మాదిగల ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎన్నో పోరాటాల ద్వారా సమస్త సమాజాన్ని కి తెలియజేశామని అన్నారు. మాదిగల బతుకు మారాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేసిన కమిషన్లు నివేదిక రూపంలో ప్రభుత్వాల దగ్గర ఉన్నాయని అన్నారు. ప్రతి ఇంటి నుండి డప్పులు సంకనేసుకుని మాదిగల బిడ్డల భవిష్యత్తు కోసం, ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం కోసం ప్రతి ఒక్కరు ఫిబ్రవరి 7 తారీఖు జరగబోయే లక్ష డప్పులు వేల గొంతుకుల సభలో, ర్యాలీ లో గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని



పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లక్ష డప్పు లు వేల గొంతుకల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నం రామ్మూర్తిమాదిగ, చిప్పనపల్లి శ్రీను మాదిగ, సత్రపల్లి సురేంద్ర మాదిగ, చెన్నం జంపన్న మాదిగ, సోంపల్లి జయకుమార్ మాదిగ, చెన్నం గౌతం మాదిగ, చిప్పనపల్లి రాజు మాదిగ, సత్రపల్లి జంపన్న మాదిగ, పాల్గొన్నారు

# విద్యారంగానికి, ఉపాధి కల్పనకు నిధులు లేని కేంద్ర బడ్జెట్‌ను తిరస్కరించండి

- యస్‌యఫ్ఐ,డివైయఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 4:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ సమర్పించిన 2025 కేంద్ర బడ్జెట్ దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం నిర్మూలనకు,విద్యారంగానికి పది శాతం నిధులు కేటాయించడంలో విఫలం చెందిందని, బడ్జెట్ నీ తిరస్కరించాలని డి.వై.యఫ్.ఐ,యస్.యఫ్.ఐ జిల్లా కార్యదర్శులు షేక్. బసీరుద్దీన్, టీ. ప్రవీణ్ లు తెలిపారు. కేంద్రం పెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి,ఉపాధి కల్పనకు నిధులు కేటాయించకపోవడాని నిరసిస్తూ స్థానిక యన్.యస్.పి క్యాంప్ లో యస్.యఫ్.ఐ,డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ దేశవ్యాప్తంగా లక్షలాది మంది యువత,విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నోచుకోకుండా ఉందని వారు అన్నారు.దేశంలో పెరిగిపోతున్న నిరుద్యోగం పై,విద్యారంగంపై బడ్జెట్ ప్రసంగంలో ఒక్కసారి కూడా నిరుద్యోగం, విద్య,వైద్యం అనే పదాలను ప్రస్తావించలేని,ఈ బడ్జెట్ యువతకు ఉపాధి కల్పన పట్ల, విద్యారంగం పట్ల స్పష్టమైన నిర్లక్ష్యాన్ని బహిర్గతం చేస్తుందన్నారు.దేశంలో పెరుగుతున్న ఆదాయ అసమానతను పరిష్కారించడానికి బదులు బడ్జెట్ దానిని మరింత తీవ్రతరం చేస్తుంది. యువతలో ఉపాధి సంక్షోభాన్ని పరిష్కారించడానికి నైపుణ్యాభివృద్ధికి




సరియైన కేటాయింపులు లేవు.కేంద్ర బడ్జెట్ కార్పోరేట్లకు అనూకులంగా ఉందని ,ప్రజల సంక్షేమం కంటే కార్పోరేట్ లాభాలకే ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు.రాష్ట్రం నుండి 8 మంది బిజెపి ఎంపి లు ఉన్నా రాష్ట్రానికి జిరో నిధులు తీసుకొచ్చారని అన్నారు.విద్యార్థులను,యువతను విస్మరించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను వ్యతిరేకించాలని,అందరూ తిరస్కరించాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల. రమేష్, యస్. యఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు పి.సుధాకర్,డి.వై.యఫ్. ఐ,యస్. యఫ్.ఐ జిల్లా నాయకులు ఉపేందర్ నాయక్,ఆర్.నాగరాజు,పోటు హర్ష వర్ధన్, బాలాజీ, విజయ్, యట.రాజేష్, మహేందర్, ఉమేష్, రాగిణి, సింధు నాయకులు వినోద్ ,త్రినాథ్, ఉదయ్ , అంజలి, నందిని, నవ్య,నిత్య, పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

# స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ భూ కేటాయింపునకు చర్యలు

- త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం
- జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 3:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు ఖమ్మం జిల్లాలోని మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు, స్తంభాద్రి హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల బృందం అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) శ్రీనివాసరెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం కలిసింది. ఖమ్మం నియోజకవర్గ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు మీద సుదీర్ఘంగా చర్చించింది. ప్రభుత్వ జీవోలు, సొసైటీ ఏర్పాటు, సుప్రీంకోర్టు తీర్పు వంటి అంశాలను ఈ సమావేశంలో జర్నలిస్టు బృందం ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ కు సవివరంగా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్త జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని అభినందిస్తూనే, త్వరితగతిన , మొదటి ప్రాధాన్యతలో ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని యూనియన్లు , సొసైటీ ప్రతినిదుల బృందం అడిషనల్ కలెక్టర్ ను కోరింది. రాష్ట్ర వ్యాప్త పాలసీ తో పాటు, ఖమ్మంలోని స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ అంశంలో కూడా న్యాయ నిపుణులతో సంప్రదించి ఒక నిర్ణయం తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మూడు యూనియన్లు, హౌసింగ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. స్తంభాద్రి జర్నలిస్ట్ సొసైటీ భూ కేటాయింపులకు, సుప్రీంకోర్టు తీర్పులకు సంబంధం లేదన్న జర్నలిస్టు ప్రతినిధుల బృందం వాదనను కూడా పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. స్తంభాద్రి సొసైటీకి భూమి బదలాయింపు జరిపే దశలో ప్రక్రియ నిలిచి ఉన్నదని , వెంటనే జిల్లా అధికారులు, ప్రభుత్వ పెద్దలతో చర్చించి సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. న్యాయ నిపుణుల సలహా, ప్రభుత్వ అనుమతితో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని త్వరితగతన పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐ జే యు ) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు పల్లా కొండలరావు, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కార్యదర్శి చిర్రా రవికుమార్, స్తంభాద్రి సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, కోశాధికారి వెన్నబోయిన సాంబశివరావు, ఫెడరేషన్ నాయకులు రాము పాల్గొన్నారు.

## స్ట్రక్చర్ మీటింగ్‌లో 10 డిమాండ్లు



**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** ఏరియా జిఎం స్ట్రక్చర్ మీటింగ్ లో 10 డిమాండ్లు పెట్టారు. ముందుగా పీవీకే 5 ఇంక్లైన్ లో రెండు క్రొత్త ఎల్ హెచ్ డి లు కావాలని అడిగగా,వెంటనే ఒక రెండు నెలలు సమయం కావాలని జిఎం చెప్పారని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు రెస్ట్ రూమ్, వాష్ రూమ్ తదితర సదుపాయాల కల్పించాలని కోరగా, వాటి కొరకు మంగళవారం సివిల్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులను పంపించి అక్కడ ఉన్న ఫిట్ సెక్రటరీ తో కలిసి ఎంత త్వరగా అవుతదో అంత త్వరగా పనులు పూర్తి చేయాలని జిఎం ఆదేశించారు. రుద్రంపూర్ హైవే వద్ద సర్వీసు రోడ్డు ఏర్పాటు చేసి అక్కడ జరుగుతున్న ప్రమాదాలను నివారించలని కోరగా దానిని కూడా టెండర్లు పిలుస్తున్నామని జిఎం వివరించారు . సర్ఫేస్ జనరల్ మజ్దూర్ పోస్టులను కల్పించాలని, సత్తుపల్లి బంకర్ విషయంలో కూడా ఒక నెల సమయం కావాన్నారు. మరి కొన్ని డిమాండ్లను ఈ నెల చివర్లో మరో మీటింగ్లో ప్రస్తావించి పరిష్కారం చేద్దామని జిఎం కమిటీ మెంబర్లు అయిన ఏ ఐ టీ యూ సి బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జున రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గట్టయ్య, సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ సుధాకర్ కు చెప్పారు

## కేంద్ర బడ్జెట్‌పై గార్లలో కాంగ్రెస్ కార్యకర్తల నిరసన



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 3:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం పట్ల చూపిన వివక్షతకు నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు సోమవారం గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు దనియాకుల రామారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపీలు, కేంద్ర మంత్రులున్న తెలంగాణ రాష్టానికి నిధులు తేవడంలో వైఫల్యం చెందారని, వెంటనే రాజీనామా చేసి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాము గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, సుందర్, గంగావత్ రాంసింగ్, గుగులోత్ శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా అశోక్ ,చిలకబాబు, సాయన్న, హాథీరామ్,మాన్ సింగ్,భద్రాజి, విఠల్, సిహెచ్ కొటేష్, జాటోత్ రమేష్, జవ్వాజి శ్రీను, శ్రీకాంత్, పడిత్య, రంకుమార్, సురేష్, జగన్నాథం, కడియం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి దరఖాస్తు పరిశీలించి పరిష్కరించండి

(1 వ పేజీ తరువాయి) కొత్తగూడెం మండలం 36వ వార్డుకు చెందిన అజ్మీర సురేష్ కొడుకు కిషన్ నాకు ఎటువంటి ఉపాధి లేక రోజు కూలి పనులకు వెళ్తున్నానని ఏదైనా ఎస్టీకి సంబంధించిన స్కీం కింద స్వయం ఉపాధికి ముద్ర లోన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని సఫాయి బస్తీ నందు గల మా ఇండ్లపై నుండి విద్యుత్ శాఖ వారు 11 కె.వి లైన్ వేసి ఉన్నారని దీనివల్ల మాకు ఏ సమయంలోనైనా ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని మా ఇండ్లపై ఉన్నటువంటి 11 కె.వి హై టెన్షన్ లైను వెంటనే తొలగించుటకు చర్యలు తీసుకోగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం విద్యుత్ శాఖ అధికారులకు ఎండాస్ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పాల్గొన్నారు

## పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి అశోక్ కుమార్
- స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి










ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 03: రాబోయే స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీల ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి ఎం. అశోక్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి, స్థానిక ఎన్నికల సన్నద్ధతపై అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ఖమ్మం కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. గ్రామ పంచాయతీలలో 2వ సప్లిమెంట్ ఓటర్ జాబితా మ్యాపింగ్, మండలాలకు ఎంపిటిసిల కేటాయింపు, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మ్యాన్ పవర్, బ్యాలెట్ బాక్సుల సన్నద్ధత, సిబ్బందికి అవసరమైన శిక్షణ, రిటర్నింగ్ అధికారుల నియామకం, బ్యాలెట్ పేపర్ల ముద్రణ తదితర అంశాలపై కార్యదర్శి, అదనపు కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమీషన్ కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ, స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలో నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో ఎంపీటీసీ పరిధి చెక్ చేసుకోవాలని, ఎంపిడీఓలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మండల స్థాయిలో అందుబాటులో ఉన్న సిబ్బంది ఎన్నికల సమయంలో ఏ బాధ్యతలను నిర్వర్తించాలో స్పష్టమైన ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి అవసరమైన బ్యాలెట్ పత్రాలు, బాక్సులు స్ట్రాంగ్ రూమ్ లలో అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఎన్నికలు వస్తే చేయాల్సిన పనులను మండల పంచాయతీ అధికారి, ఎంపిడిఓ కలిసి లిస్ట్ ఔట్ చేసుకోవాలని, ప్రతి పనికి ఒక అధికారికి బాధ్యతలు అప్పగించాలని, అవసరమైన సిబ్బంది, మెటీరియల్ వివరాలు అందించాలని ఆయన సూచించారు. ఎంపిటిసి, జెడ్పిటిసి, గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించి వారికి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులుగా నియమించబడిన వారికి చేపట్టాల్సిన విధులను వివరిస్తూ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయాలని, వారిని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేయాలని అదనపు కలెక్టర్ లను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ ప్రణాళికలు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో బ్యాలెట్ బాక్స్ ల తరలింపుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, ఎన్నికల వ్యయ పరిశీలనకు అవసరమైన బృందాలు ఏర్పాటు చేసుకొని సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలని, ఎంపిటిసి, జెడ్పిటిసి ఓటర్ జాబితా తయారు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 2వ దశ సప్లిమెంట్ ఓటర్ జాబితా తయారు చేసి పోలింగ్ కేంద్రాల ఓటర్లను మ్యాప్ చేయాలని, దివ్యాంగ ఓటర్లకు కల్పించాల్సిన వసతులపై ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ కార్యదర్శి అందించిన సూచనలను నోట్ చేసుకున్నామని, క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ రాబోయే ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిప్యూటీ సిఇఓ కె. నాగపద్మజ, డి.ఎల్.పి.ఓ. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి

- జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మజ
- మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణ
- ఇంటర్ పరీక్షల కోసం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా రెవెన్యూ అధికారిణి





**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, ఫిబ్రవరి 03:** జిల్లాలో ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మజ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా రెవెన్యూ అధికారిణి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి మాట్లాడుతూ మార్చి 5 నుంచి మార్చి 25 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం12.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 22 వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే 36660 మంది విద్యార్థుల కోసం 72 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని అధికారులు జిల్లా రెవెన్యూ అధికారిణి కి తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో హాజరయ్యే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని అన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పోస్టల్ శాఖ నుండి ఆర్. నారాయణ, టిజి ఆర్టీసీ నుండి దినేష్ కుమార్, సాంఘీక సంక్షేమ శాఖ ఆర్సీఓ విజయలక్ష్మి, మైనారిటీ శాఖ ఆర్సీఓ వెంకట రామయ్య, విద్యా శాఖ నుండి భానుప్రకాశ్ అధికారులు, పాల్గొన్నారు

# రాష్ట్ర క్యాబినెట్‌లో మైనారిటీ మంత్రిని నియమించండి

## జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎండీ యాకుబ్ పాషా



**పాల్వంచ ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర క్యాబినెట్ లో ముస్లీం వర్గానికి చెందిన వారిని మైనారిటీ మంత్రిగా వెంటనే నియమించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అద్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. మైనారిటీ మంత్రి లేని కారణంగా అనేక మైనారిటీ సమస్యలు గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. తాజాగా విడుదలైన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా రాష్ట్రంలో 44, 54, 012 మంది ముస్లిం మైనారిటీలుండగా రాష్ట్రంలో మైనారిటీ మంత్రి లేకపోవడం చాలా బాధాకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీ గురుకులాలు చాలా వరకు ఇరుకు గదులు, కిరాయి భవనాలు, అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని, నేటి వరకు రాష్టంలో మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయలేదని, నిరుద్యోగులకు మైనార్టీ స్టడీ సర్కిల్ కూడా లేదని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేయించడం తో పాటు వక్ఫ్ ట్రిభ్యునల్ ఏర్పాటు చేయాలని అయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్టం ఏర్పడిన నాటి నుంచి వక్ఫ్ బోర్డు, మైనారిటీ సంక్షేమ శాఖలలో ఉద్యోగ నియామకాలు నేటి వరకు జరగలేదని, ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్స్ ను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్చి, ఉర్దూ భాషను గత ప్రభుత్వం కనుమరుగు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి మైనారిటి వర్గానికి చెందిన వారిని మంత్రిగా నియమించాలని కోరారు. తద్వారా మైనార్టీల సమస్యలు పరిష్కారం అవుతాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# బడ్జెట్‌కు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం

**పాల్వంచ ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** కేంద్రం లోనీ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కి నిరసనగా సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణ పరిధి లోని అంబేద్కర్ సెంటర్లో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ ను సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పొదిల తులసి రామ్ మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ద్వారా రైతు కూలీలకు, కార్మికులకు, నిరుద్యోగులకు తీరని అన్యాయం జరిగిందని ఆరోపించారు. రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీకి నిధుల కేటాయించలేదని, బయ్యారం ఉక్కు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, కొత్తగూడెం విమానాశ్రయం, భద్రాచలం- కొవ్వూరు రైల్వే లైనుల ఊసే బడ్జెట్లో ఎక్కడ ప్రస్తావించకుండా తెలంగాణ రాష్ట్రానికి మోడీ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు నిధులు పెంచక పోవటం సరికాదని అన్నారు. మధ్యతరగతి, పేద ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు ఈ బడ్జెట్ లో లేవని, ఈ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను ప్రతి ఒక్కరు వ్యతి రేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి నిరంజన్, కె సత్య, కాంతి, బి మాధవి, ఎస్.కె రహీం, బి నారాయణ సోమలింగం, మేస్త్రి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు





# సామాన్యులకు ఉపయోగం లేని, కార్పొరేట్లకు లాభం చేసే కేంద్ర బడ్జెట్

## సిపిఎం ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దగ్ధం

## సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్



**భద్రాచలం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్యులకు, ఉద్యో గులకు, కార్మికులకు, రైతులకు ఏమాత్రం ఉపయోగం లేదని కేవలం కార్పొరేట్ వర్గాల వారికి మాత్రమే ఉపయోగపడుతుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక అంబేద్కర్ సెంటర్లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్లో ఎటువంటి నిధులు కేటాయించలేదని, తెలంగాణకు నిధులు కేటాయించకుండా మోడీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల పట్ల ఒకరకంగా, ప్రతిపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల పట్ల మరొక రకంగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని విమర్శించారు. పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట రామారావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు కోరాడ శ్రీనివాసరావు, కుంజ శ్రీనివాస్, చుక్క మాధవరావు, ఎం.వి.యస్ నారాయణ, డి సతీష్ కుమార్, మురళీకృష్ణ, చాట్ల శ్రీను, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రస్థాయి వెట్రన్ బ్యాట్మెంటన్ పోటీలు

## ముఖ్యఅతిథిగా రానున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్



**రుద్రంపూర్ ఫిబ్రవరి 3 నవభూమి:** ఫిబ్రవరి 6,7,8,9 రాష్ట్రస్థాయి వెట్రన్ బ్యాట్మెంటన్ పోటీలు హనుమాన్ బస్తి ఇండోర్ స్టేడియం నందు 35 ప్లస్ టు 85 ప్లస్ వరకు మెండెన్ ఉమెన్ కి నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 400 మంది ఈ పోటీల్లో పాల్గొనబోతున్నారు. విజేతలకు మన ముఖ్య అతిథి అయిన జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ఇవ్వబడతాయి. అదేవిధంగా ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ సెక్రెటరీ డాక్టర్ సావిత్రి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ యుగేందర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్, టెన్నిస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆనం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# భీమారం, కాజీపల్లి అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి ఫిబ్రవరి 03 (నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని భీమారం మరియు కాజీపల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో మధుసూదన్, స్పెషల్ ఆఫీసర్ కల్పన, అంగన్వాడీ టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో బీఆర్ఎస్ నాయకుల పరామర్శలు, మృతుల భౌతిక కాయాలకు నివాళులు

## పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర, కందాల

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 3:** జిల్లాలోని కూసుమంచి మండలం అగ్రహారం గ్రామంలో వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ ఎంపీటీసీ బొజ్జురి రాంరెడ్డి తదితరులు హాజరయ్యారు. కూసుమంచి మండలం చెగోమ్మ గ్రామంకు చెందిన మల్లిడి వెంకన్న తండ్రి మల్లిడి నర్సయ్య(100) పార్థివ దేహానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య లు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, బెల్లం వేణుగోపాల్, మాజీ జడ్పీటీసీ వరప్రసాద్, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, వడ్త్యా బాలకృష్ణ, శ్రీను, జీవన్, వడ్త్యా రాజేష్, సతీష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం నగరం 12వ డివిజన్ కు చెందిన కళ్యాణపు సాంబశివరావు సోమవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందగా, సాంబశివరావు పార్థివదేహానికి ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యలు నివాళులర్పించి, సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్ కూరాకుల వలరాజు, ముత్యాల వెంకటప్పారావు, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.









## సింగరేణిలో సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివి



**రుద్రంపూర్ ఫిబ్రవరి 3 నవభూమి:** ఆయన మరణం తీరని లోటు కేజియమ్ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సుదర్శన్ రెడ్డి సేవలు మరువలేనివని, ఆయన మరణం తీరని లోటని కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం ఏ రజాక్ అన్నారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో ఐఎలక్ట్రికల్ ఫోర్ ఫోర్ మెన్ గా, హెచ్ ఎం ఎస్ నాయకుడిగా సుపరిచితుడైన సూదిని సుదర్శన్ రెడ్డి(68) అనారోగ్యంతో చికిత్స పొందుతూ హైదరాబాదులోని ఒక ఆసుపత్రిలో మరణించారు. విషయం తెలుసుకున్న రజాక్ శనివారం సాయంత్రం విద్యానగర్ కాలనీలో ఇంటి వద్ద సుదర్శన్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు ఎస్కే గౌస్, విప్లవ రెడ్డి, పోశం శ్రీనివాస్, జల్లి కిరణ్, కలవల శ్రీనివాస్, భరత్, మనోహర్ రెడ్డి, షరీఫ్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

## వడ్డెర సంఘం మండల అధ్యక్షుడుగా వల్లపు మహేష్



**ములకలపల్లి ఫిబ్రవరి 3 నవభూమి:** ములకలపల్లి మండలం వడ్డెర సంఘం మండల అధ్యక్షుడిగా, వల్లపు మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వడ్డెర సంఘం రాష్ట్ర కన్వీనర్ రాయల చందర్ రావు, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు బండారి మహేష్ సంయుక్త అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి మాట్లాడుతూ వడ్డెరను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. నేటికి దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీలుగాను, నాలుగు రాష్ట్రాల్లో ఎస్టీలు గాను,ఒక రాష్ట్రంలో డి ఎన్ డి అనే రిజర్వేషన్లు ఉన్నాయని అన్నారు. ఈ సమావేశంలో చల్లా వేంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఈర్ల రామ్మోహన్ రావు, బత్తుల సీతారాములు, వీర్ల గాంధీ, వీర్ల మహేష్, తమ్మిశెట్టి శ్రీనివాస్, వేముల శ్రీను, బత్తుల రాము, బత్తుల అంజి, ఈర్ల శ్రీనివాసరావు, వేముల నాగేశ్వరరావు, ఈర్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించిన మాజీ ఎంపీపీ తీగల వెంకట గౌడ్

**చేగుంట ఫిబ్రవరి 4 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం మరియు గరుడసేవ కార్యక్రమాన్ని నిర్వహించిన చేగుంట మాజీ ఎంపీపీ తీగల వెంకటా గౌడ్ కుటుంబ సమేతంగా వచ్చి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణ మహోత్సవం నిర్వహించడం కోసం మ అమ్మగారు కీర్తిశేషులు రాజమణి, కీర్తిశేషులుపాప గౌడ్, గ్రామమైన ఇబ్రహీంపూర్ గ్రామంలో పురాతన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కళ్యాణం నిర్వహించడం ఎంతో సంతోషమని చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ గ్రామస్తులతో ఉన్న అనుబంధాలను పంచుకుంటూ కళ్యాణ మహోత్సవం మరియు గరుడసేవ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో మాజీ చేగుంట ఎంపీపీ జడ్పిటిసి తీగల వెంకటా గౌడ్ ఆలయ ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశ్ముఖ్ వారు వెంకట గౌడ్ శాలువాతో సన్మానించి వారి ఉదాహరణ చాటుకున్నారు

## ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు

### వేలగొంతులు కార్యక్రమానికి ఛలో హైద్రాబాద్ కార్యక్రమం





**రుద్రంపూర్ ఫిబ్రవరి 3 నవభూమి:** రుద్రంపూర్ గౌతంపూర్ ధన్ బాద్ ఏరియా నుంచి పెద్ద ఎత్తున తరలి అంటూ మాదిగలను అవగాహన కలిపిస్తూ గౌతంపూర్ అంబేద్కర్ విగ్రహం నుంచి రుద్రంపూర్ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వారికి భారీ ర్యాలీ డప్పు సపుళ్లతో జై మాదిగ నినాదాలతో నిర్వహించటం జరిగింది. అనంతరం మాదిగ కళాకారులచే ధూమ్ ధామ్ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు సలిగంటి బాబు మాదిగ, కొంకటి కృష్ణ మాదిగ, భద్రయ్య మాదిగ, గూడెల్లి యాకయ్య మాదిగ, కనులుంట్ల రాజు మాదిగ, ముత్యాలు శ్రీనివాస్ మాదిగ, కాలకోటి ఐలయ్య మాదిగ, చెరిపల్లి నాగరాజు మాదిగ, అంకస్ మాదిగ, కళాకారుల సిద్దెల హస్సెన్ మాదిగ, సిద్దెల రవి మాదిగ, ముఖ్య అతిథులుగా మాదిగలు వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## శివాలయంలో అన్నదాన కార్యక్రమం

**అన్నపురెడ్డిపల్లి ఫిబ్రవరి 3 నవభూమి:** శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయంలో విశేషంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అభిషేక కార్యక్రమాలు వైభవంగా ఆలయంలో నిర్వహించారు. అనంతరం సేవా కాలపు అభిషేకం అన్నదాన కార్యక్రమం ధూప సేవా కార్యక్రమాలు ఆలయంలో నిర్వహించబడినవి ఇట్టి అన్నదాన కార్యక్రమంలో హెచ్ ఈ ఎస్ కంపెనీ మంతెన కేశవరావు, కళావతి దంపతులు వంశీకృష్ణ, సత్యనారాయణ కుటుంబీకుడు అన్నదానాన్ని నిర్వహించి ఉన్నారు. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో సుదూర ప్రాంత భక్తులు మహా ప్రసాదాన్ని స్వీకరించారు





## ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

**ఖమ్మం నవభూమి బ్యూరో, ఫిబ్రవరి 03:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు. రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి. హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు









## పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025లో పతకాలు సాధించిన జిల్లా పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పి రోహిత్ రాజు









**కొత్తగూడెం ఫిబ్రవరి 3 నవభూమి ప్రతినిధి:** కరీంనగర్‌లో జరిగిన 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్-2025 జనవరి 28 నుండి ఫిబ్రవరి 1 వరకు జరిగిన ఈ క్రీడల్లో జిల్లాకి చెందిన క్రీడాకారులు అయిదు బంగారు పతకాలు, ఒక్క రజత మరియు ఎనిమిది కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజును జిల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు జిల్లా, జోనల్ స్థాయిలో ఉత్తిమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించినందుకు ముందుగా క్రీడాకారులను ఎస్పీ అభినందించారు. ఇదే స్ఫూర్తిని కనబరుస్తూ రాబోయే రోజుల్లో జాతీయస్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం పతకాలు గెలుచుకున్న క్రీడాకారులకు ప్రోత్సాహక నగదును కూడా జిల్లా ఎస్పీ అందజేయడం జరిగింది.

**పతకాలు సాధించిన సిబ్బంది వివారాలు:**

ఏఆర్ కానిస్టేబుల్ వంశీ కృష్ణ 100మీటర్ లు , స్వర్ణ పతకం బి. రత్న కుమారి యోగా లో స్వర్ణం జిమ్నాస్టిక్స్ లో గోల్డ్, కబడ్డీ లో బ్రాంజ్, 100మీటర్స్ హర్డిల్స్ - 01 బ్రాంజ్ మెడల్ ఏ ఆర్ మహిళా కాన్స్టేబుల్ సుష్మ 100 మీటర్స్ 01-స్వర్ణమ్, 200 మీటర్లలో మరో స్వర్ణం సాధించారు. బి. రజని కబడ్డీ లో -01బ్రాంజ్ , అర్మ్రేజిలింగ్ లో -01 బ్రాంజ్ మెడల్ హరి క్రిష్ణ, టగ్ అఫ్ వార్ లో - 01 బ్రాంజ్ మెడల్ రామయ్య, హ్యాండ్ లో 01 బ్రాంజ్ మెడల్, నాగరాజు, పవర్ లిఫ్టింగ్ (87కేజీస్)లో - 01 బ్రాంజ్ మెడల్ ఏఆర్ హెడ్ కాన్స్టేబుల్ వెంకటేశ్వర్లు (డ్రైవర్ ), వెయిట్ లిఫ్టింగ్ 89కిలోల విభాగం లో -01 సిల్వర్ మెడల్ కాన్స్టేబుల్ ప్రవీణ్ , బాడ్మింటన్ - 01 బ్రాంజ్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హోంగార్డ్స్ ఇంచార్జ్ ఆర్ఐ నరసింహారావు, ఎంటిఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కెసిఆర్ అవాస్తవాలను ప్రచారం చేశారు: ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శ

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, నవభూమి ప్రతినిధి-** కాళేశ్వరం ఒక అద్భుతమైన ప్రాజెక్టు అని కెసిఆర్ అవాస్తవాలను సౌదంగా నిర్మించారని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బ్యారేజ్ కట్టవలసిన దాన్ని డ్యామ్ గా మార్చారని దానికి సరైన డిజైన్లు పరిశోధన లేకుండానే నిర్మించారన్నారు

# పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ
- ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం, చెత్త సేకరణ పక్కాగా జరగాలి
- ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
- సతుపల్లి, మధిర, వైరా పట్టణాల మునిసిపాలిటీల పని తీరుపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్






**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి, జనవరి 03:** జిల్లాలోని పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సతుపల్లి, మధిర, వైరా పట్టణాల మున్సిపాలిటీల పని తీరుపై అధికారులతో సమీక్షించారు. మున్సిపాలిటీలలో ఆస్తి పన్నుల వసూలు, చేపట్టిన అభివృద్ధి పనులు, పచ్చదనం, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, టౌన్ ప్లానింగ్ వంటి పలు విభాగాలపై అదనపు కలెక్టర్ వివరాలను తెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్తా చెదారం, ప్లాస్టిక్ ఉండడానికి వీలు లేదని అన్నారు. పట్టణంలోని ప్రతి వార్డుకు చెత్త నిర్వహణ కోసం ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని, అక్కడ అవసరాలకు అనుగుణంగా సిబ్బంది, అవసరమైన వాహనాలు, యంత్రాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. పట్టణంలో ప్రతి రోజు చెత్త సేకరణ జరగాలని, చెత్త సేకరణ కోసం కాలనీలను విభజించుకొని, ఎక్కడ ఏ సమయంలో సేకరిస్తామో నిర్దిష్టమైన వివరాలు



అందుబాటులో ఉండాలని అన్నారు. రోజు రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, వారి పని తీరును ప్రతి రోజు పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చెత్త వాహనాలకు జిపిఎస్ ట్రాకర్ ఏర్పాటు చేసి వాటి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, పట్టణాలలో ప్రజల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రజల ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించే విధంగా వ్యవస్థ సిద్ధం చేసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీలో ఆస్తి పన్నుల వసూలు సమీక్షించుకొని వంద శాతం పన్ను వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మున్సిపాలిటీలో ఇప్పటివరకు ఎంత పన్ను వసూలు జరిగింది, గత సంవత్సరం కంటే పెరిగిందా తగ్గిందా, పెండింగ్ ఉండటానికి గల కారణాలు, వాటి వసూళ్లకు చేపట్టే చర్యల గురించి చర్చించి అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. మున్సిపాలిటీ లలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ ల అభివృద్ధి వంటి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు సంబంధించి సరఫరాలో ఉన్న సమస్యలను ముందుగా గుర్తించి రాబోయే వేసవికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో వైరా, సత్తుపల్లి, మధిర మునిసిపల్ కమిషనర్ లు వేణు, సంపత్ కుమార్, నర్సింహా, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటాను

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి ఫిబ్రవరి 3 (నవభూమి):** రాయపర్తి మండలంలోని జింకరాం తండా గ్రామంలో బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవిందర్ రెడ్డి మండల ముఖ్యనాయకుల ఆధ్వర్యంలో పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పార్టీ నేతలు, తండా ప్రజలు, యువనాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పెద్ద ఎత్తున కేక్ కట్ చేసి, తండా ప్రజలు సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలోని పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేసి, ఎమ్మెల్యే గారు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తండా అభివృద్ధికి సంబంధించి ప్రజల నుండి అభిప్రాయాలు, సమస్యలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ముఖ్య నాయకులు మాట్లాడుతూ.. శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి గారు తండాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తండా ప్రజలకు నూతన అవకాశాలు కల్పించేలా పలు ప్రణాళికలు రూపొందిస్తున్నారు అని అన్నారు. సేవా కార్యక్రమాల పట్ల వారు చూపే నిబద్ధత, ప్రజా సంక్షేమంపై వారు చూపే శ్రద్ధ ప్రశంసనీయం" అని కొనియాడారు. ఈరోజు తండా గ్రామంలో ఎమ్మెల్యే జన్మదినాన్ని ప్రజల మధ్య జరుపుకోవడం గొప్ప గర్వకారణం" అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. నా జన్మదినాన్ని ఇలా ప్రజల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. నా కోసం చేసిన ప్రతి కార్యక్రమానికి హృదయపూర్వక కృతజ్ఞతలు దుప్పట్లు పంపిణీ చేసిన దాతలు బ్లాక్ అధ్యక్షులు ఆమ్యా నాయక్, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జగనాథపల్లి మాజీ సర్పంచ్ అశోక్, ఎండి అఫ్రోజ్, ఎస్కే రఫీక్, ఎండి మహమూద్ ,ఎం డి రఫీ, ఎండి ఫెరోజ్, సీనియర్ నాయకులు కుందూరు రాంబాబు, గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తండా ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ముందుంటాను. విద్య, ఉపాధి, ఆరోగ్య పరిరక్షణ కోసం మరిన్ని కృషి చేస్తాను" అని హామీ ఇచ్చారు.